తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
27 ఏప్రిల్ 2025
సంపుటి : 2
సంచిక : 290
పేజీలు : 12
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





# అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన



- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్శించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్,(తరంగాలు)సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు- రూ.500 బోనస్ ఇస్తున్నా

మిగతా 2లో

# కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?

మూడేళ్లలోనే కట్టారు...మూఢేళ్లలోనే కూలిపోయింది
కెసిఆర్ ఎనిమిదో వింత మాటలు నిజమయ్యాయి: కోమటిరెడ్డి



2లో

# దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం



- 16నెలల కాంగ్రెస్ పాలనలో రాచి రంపాన పెట్టారు
-ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేస్తూ ట్వీట్

మిగతా 2లో

హైదరాబాద్,(తరంగాలు)
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం



# గులాబీమయమైన ఓరుగల్లు



- రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి
- భారీగా ఏర్పాట్లు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

గుంటూరు,(తరంగాలు): చంద్రబాబు ఏడాది కాలం పాలనలో ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదని సీఎం చంద్రబాబు నాయుడపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన.. ఏమీ చేయకపోయినా చంద్రబాబును హీరోలా చూస్తున్నారు.. అసలు చంద్రబాబు హీరో కాదు.. విలన్.. గతంలోనూ విలన్ లాగే వ్యవహరించారని హాట్ కామెంట్లు చేశారు.. సోషల్ మీడియా సైకోల తోక

మిగతా 2లో

# విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం



- యువత రాజకీయాల్లోకి రావాలి
- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం తదితరులు

హైదరాబాద్,(తరంగాలు)
విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి,

- మిగతా 2లో పేజిలో


# విజయవాడకు బ్రాండ్ ఇమేజ్



- టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్యస్పందన
- ఎంట్రీలను మే 10 వరకు స్వీకరించాలని నిర్ణయం
- వెల్లడించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2 లో

# పాక్ ప్రధాని మాటలకు విలువ లేదు



- తొలుత పలహ్‌గాం ఘటనను పట్టించుకోలేదు
- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా విమర్శలు

2 లో

# అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన

(మొదటి పేజి (తరువాయి)

పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం- వైవిద్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టుకున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు-






రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు- ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## విజయవాడకు బ్రాండ్ ఇమేజ్

విజయవాడ,ఏప్రిల్26 రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడిని జతచేసి 200 మందికి పైగా తమ ఎంట్రీలను పంపారని, ఔత్సాహికులకు మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎంట్రీలకు మే 10న చివరితేదీగా నిర్ధారించినట్లు జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించి, సరైన గుర్తింపు తెచ్చేందుకు బ్రాండ్ ఇమేజ్ -టైటిల్ పోటీ-లను నిర్వహించాలనే ఆలోచన రావడం జరిగిందన్నారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే విధంగా నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని, ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరామన్నారు. దరిమిలా ఇప్పటివరకు దాదాపు 200కు పైగా ఎంట్రీ-ల ద్వారా అత్యద్భుతమైన -టైటిళ్లను, ట్యాగ్‌లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు.

## పాక్ ప్రధాని మాటలకు విలువ లేదు

శ్రీనగర్,ఏప్రిల్26 హల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ పాశవిక ఘటనను తొలుత పాకిస్థాన్ తోసిపుచ్చిందని, భారత్‌పైనే నిందలు వేసిన విషయాన్ని గుర్తుచేస్తూ విమర్శలు గుప్పించారు. పహల్గాంలో జరిగిన ఘటనను కనీసం వాళ్లు గుర్తించలేదు. ఆ ఘటన వెనక భారత్ ఉందని మొదట ఆరోపించారు. మనపై ఆరోపణలు చేయడంలో ముందుండే వాళ్లకు ఇప్పుడేమీ చెప్పలేం. వారి ప్రకటనలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వాలను కోవడం లేదు. దురదృష్టకరమైన ఆ ఘటన జరిగి ఉండాల్సింది కాదని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వాలోని మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని షెహబాజ్ షరీఫ్.. తాజా ఉద్రిక్తతలపై స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ పేర్కొనడంపై జమ్మూ కశ్మీర్ సీఎం విమర్శలు గుప్పించారు.

## కాళేశ్వరం ముమ్మాటికీ ఎనిమిదో వింతే ?

హైదరాబాద్,ఏప్రిల్26 ప్రపంచంలో ఎనిమిదో వింత ఏదయినా ఉందంటే అది కాళేశ్వరమేననిమంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మూడేళ్లలో ప్రాజెక్టను కట్టి దానిని మూడేళ్లలోనే కూలేట్టు చేసిన ఘనత మాజీ సిఎం కెసిఆర్‌దని అన్నారు. అందుకే ఇది ఎనిమిదో వింత అవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు తాము బయట పెట్టలేదని.. వాళ్లే బయట పెట్టారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఒక నాసిరకం ప్రాజెక్ట్ అని విమర్శించారు. శనివారంగాంధీభవన్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ... కాళేశ్వరం తన మానస పుత్రిక అని మాజీ సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. కాళేశ్వరం 8వ వింత అని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. మూడేళ్లలో నిర్మాణం, మూడేళ్లలో కూలిపోవడం 8వ వింతగా కేసీఆర్ చెప్పిందే నిజం అయ్యిందని విమర్శించారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ బాగోతం బయటపడిందని విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేసింది కేసీఆర్ అని ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ఈ ప్రాజెక్టు కట్టకుండా.. కమీషన్ల కోసం వేరే చోట ప్రాజెక్టు కట్టారని మండిపడ్డారు. త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్డీఎస్ఏకు ఎస్ఎల్బీసీ ప్రమాదాన్ని విచారణకు ఎందుకు ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని అన్నారు.

## దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

(మొదటి పేజి (తరువాయి)

అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ-ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు- పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు.

## విద్వేష రాజకీయాలకు ప్రేమతోనే మా సమాధానం

(మొదటి పేజి (తరువాయి)



దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు-వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు- రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్-2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను..

సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు.

# గులాబీమయమైన ఓరుగల్లు



వరంగల్,ఏప్రిల్26 వరంగల్ నగరం గులబీమయంగా మారింది.ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు- సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడానికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు- చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు-, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు- చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ-ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు- చేశారు.

## తెలంగాణలో ఎండలకు తోడు వర్షాలు

హైదరాబాద్,ఏప్రిల్26 తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో భిన్న వాతావరణ పరిస్థితులు ఉండబోతున్నాయి. అధిక ఎండలతో పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఈ రోజు, రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షంతోపాటు ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది వాతావరణ శాఖ. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పలు జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది . పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడు, ఖమ్మం జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



సూచించింది. ఈ జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో పాటు- పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో గంటలకు 40నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

# వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

**ఏడీఈ కోక్యానాయక్..**

**100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో అరుణ ఎస్టేట్ లోవోల్టేజీ సమస్య తీరుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ కోక్యానాయక్ పేర్కొన్నారు.**



పాలేరు ఆర్సీ,26ఏప్రిల్ (తరంగాలు ) కూసుమంచి . 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలో లోవోల్టేజీ సమస్య తీరుతుందని కోక్యానాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రం లోని అరుణ ఎస్టేట్ లో కొత్తగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను ఏడీఈ కోక్యానాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో నగరంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. ఏప్రిల్ నెలకు ముందే విద్యుత్ డిమాండ్ పెరుగుతుందన్నారు. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌తో వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.డిమాండ్ ఎక్కువగా ఉన్న లైన్లలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని.. లో వోల్టేజీ సమస్యను పూర్తిగా అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్,లైన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య, జేఎల్ఎం బాలాజీ,నెల్లూరి సత్యనారాయణ, అర్వపల్లి వెంఖటేశ్వర్లు, కందుల వెంకన్న,విద్యుత్ సిబ్బంది శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేకరి పై ఫిర్యాదు చేసిన విలేకరులు

**ప్రెస్ క్లబ్ గ్రూపులో అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఘర్షణలకు కారణమై.**

**విలేకరులపై దండుపాళ్యం బ్యాచ్ అంటూ అసభ్య పదజాలం.**

**మండల విలేకరులందరూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.**



పాలేరు ఆర్సీ 26 ఎప్రిల్ (తరంగాలు) తిరుమలాయపాలెం విలేకరుల సమావేశంలో గతంలో అందరం కలిసికట్టుగా మండల వ్యాప్తంగా ఒకే ప్రెస్ క్లబ్ వాట్సప్ గ్రూప్ ఉండాలని తీర్మానం చేసుకొని హద్దులు దాటిన పత్రిక విలువకరిపై మండలి విలేకరులు కలిసికట్టుగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తిరుమలాయపాలెం మండలం పత్రికా విలేకరులు గత రెండు నెలల క్రితం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకర్ సమావేశంలో పత్రిక విలేకరులు ఒకే తాటిపై ఉండాలని, మండలంలో ఒకే ప్రెస్ క్లబ్ గ్రూపు ఉండాలని, మరో ప్రెస్ క్లబ్ గ్రూప్ ఏర్పాటు చేస్తే చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని మండలంలోని 30 మంది విలేకరుల సమక్షంలో తీర్మానం చేసుకోవడం జరిగింది.గత రెండు వారాల క్రితం తిరుమలాయపాలెం మండలానికి చెందిన బోడపట్ల సతీష్ మండల విలేకరులను ఉద్దేశించి ఉద్దేశపూర్వకంగానే దండుపాల్యం బ్యాచ్,వసుళ్ళ పర్వం బ్యాచ్ అని అసభ్య పదజాలం వాడుతూ వారి విధులకు ఆటంకం కలిగించి వారి పరువుకు భంగం కలిగించడమే కాక మండల ప్రెస్ క్లబ్ గ్రూపులో అధికార,ప్రతిపక్ష నాయకుల మధ్య ఘర్షణలకు కారణమై మండల ప్రెస్ క్లబ్ యొక్క పరువు భంగం కలిగించడంతో శనివారం తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల విలేకరులు సమావేశం ఏర్పాటు చేసుకొని అందరు కలిసికట్టుగా పత్రికా విలేకరిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అ ఉన్నంలాగే మరి ఇంకెవరైనా ప్రెస్ క్లబ్ నిర్ణయాలను అతిక్రమిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తీర్మానం చేయడం జరిగింది.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**





గణపురం, ఏప్రిల్ 26 తరంగాలు: దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం గణపురం మండలంలోని బస్వరాజుపల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, నగరంపల్లి, మైలారం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసిఎంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పిఎసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి చోటేమియా డిసిఒ వాల్య నాయక్ , ఎమ్మార్వో సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్ ,అగ్రికల్చర్ ఏవో ఐలయ్య, పిఎసిఎస్, డైరెక్టర్స్ సధాకర్ రావు పూజారి రాజేందర్ నామాల రమేష్ మాజీ ముత్యాల రాజయ్య మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నియర్ నాయకులు కొడారి బాబు చింత రెడ్డి సమ్మిరెడ్డి మాజీ చైర్మన్లు ప్రజాప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రజతోత్సవ బహిరంగ సభకు భారీగా తరలి రావాలి

**తెలంగాణ ప్రజల గొంతుగా బీఆర్ఎస్ పుట్టింది**

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి**



గణపురం ఏప్రిల్ 26 తరంగాలు: బి ఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభకు భారీగా తరలి రావాలని తెలంగాణ ప్రజల గొంతుగా బీఆర్ఎస్ పార్టీలి పుట్టిం దని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డిలి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అదే స్ఫూర్తితో గత పదేండ్లలో తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనతోనే నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న వివక్ష నుంచి తప్పించుకోవచ్చని, అప్పుడు అభివృద్ధి సాధ్యమని నమ్మి కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించారని తెలిపారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి ఎన్నో అవమానాలను తట్టుకుంటూ తెలంగాణ వాణిని వినిపించారని అన్నారు. తెలంగాణ ప్రజల గొంతుకై పాలకులతో కొట్లాడి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. స్వరాష్ట్రాన్ని సాధించిన పదేండ్లలోనే అభివృద్ధి, సంక్షేమాలతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవానికి మండలం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లేలా అందరం సమన్వయం చేసుకుంటూ బయలుదేరి వెళ్లి చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన

**వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**





ఖమ్మం జిల్లా బ్యూరో:ఏప్రిల్ 26(తరంగాలు) ఖమ్మం: కారేపల్లి:భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.శనివారం సింగరేణి మండల కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్స్ లో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 పై అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ....రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని,రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం,భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు.భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని,నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు.గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని,ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు.భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు.కార్యక్రమంలో ఆర్డీఓ జి. నరసింహా రావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి,వారి సందేహాలను నివృత్తి చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని,రైతులకు,భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు.వారసత్వం,వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు.భూముల రిజిస్ట్రేషన్,మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు.భూముల విస్తీర్ణం మార్పులు,చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు.పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి మండల తహసీల్దార్ సంపత్ కుమార్,ఎంపీడీఓ సురేందర్,వ్యవసాయ శాఖ అధికారి అశోక్ కుమార్,అధికారులు,ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండాలని కోరుకునేముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కల్వకుర్తి. ఏప్రిల్ 26 తరంగాలు ప్రతినిధి రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజక వర్గం తలకొండపల్లి మండల లోని మాదాయ పల్లి గ్రామానికి ,బయ్య శ్రీలత భర్త పేరుసత్యనారాయణఅనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకోని హాస్పిటల్ బిల్స్ స్థానిక నాయకులతో కలిసి మన స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఇవ్వడం జరిగింది.వారి సహ కారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును ఈరోజు స్థానిక నాయకుల తో కలిసి లబ్ధిదారురాలు భయ్యా శ్రీలత కుటుంబ సభ్యులకు అందించిన స్థానికనాయకులు ఈ కార్యక్రమంలో వెల్జాల్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మరి గట్ల యాదయ్య, ఏ శ్రీనివాస్ గౌడ్, బయ్య రవికుమార్, బి శ్రీని వాసులు, భయ్యా చిన్న రాములు,మదిగట్ల రాజు, కోనేటి దశరథం తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ హెయిర్ సెలూన్ లను అడ్డుకోవాలి

### నగర కమిటీ అధ్యక్షుడు జగదీష్



ఖమ్మం జిల్లా బ్యూరో:ఏప్రిల్ 26(తరంగాలు) ఖమ్మం : కార్పొరేట్ హెయిర్ సెలూన్ ల వల్ల నాయి బ్రాహ్మణుల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయని నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యలమందల జగదీష్ ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో జయనగర్,మమత రోడ్డు సహా నలువైపులా కార్పొరేట్ హెయిర్ సెలూన్ లు కొత్త కొత్త హంగులతో పుట్టుకొస్తున్నాయని,ఫలితంగా నాయీ బ్రాహ్మణులు ఉపాధి లేక ఆర్థికంగా నలిగిపోతున్నాయని అన్నారు.ఈ సందర్భంగా రెండు కార్పొరేట్ హెయిర్ సెలూన్ ల ఎదుట ధర్నా చేపట్టారు.క్షవర వృత్తి అనేది పూర్తిగా కులవృతి అని,వారసత్వంగా వస్తున్న ఈ కులవృతి ని నమ్ముకొని వేల కుటుంబాలు ఉన్నాయని,కులవృత్తి తప్ప మారేపని నాయీ బ్రాహ్మణులకు తెలియదని అన్నారు.ప్రభుత్వాలు కుల వృత్తులను ప్రోత్సహిస్తుంటే కార్పొరేట్ శక్తులు అడ్డుకుంటున్నాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే కార్పొరేట్ హెయిర్ సెలూన్ లకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర కమిటీ నాయకులు,సంఘ సభ్యులు పాల్గొని,విజయవంతం చేశారు.

## మేడే ను జయప్రదం చేయండి.

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి


ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి సారథి పిలుపునిచ్చారు.




కేసముద్రం, ఏప్రిల్ 26, (తరంగాలు)శనివారం కేసముద్రం మండలంలోని పెద్ద మోరి తండ లోని కొత్తూరు సిపిఐ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి విజయ సారధి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు వత్తాసు పలుకుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఊడిగం చేస్తుందన్నారు. అనేక సంవత్సరం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు, యాజమాన్యాలకు తొత్తుగా మారింది అన్నారు. రైతు వ్యతిరేక చట్టాన్ని తీసుకొచ్చి రైతులను తన భూముల్లోనే కూలిగా మార్చే విధానాలను తెచ్చిందన్నారు. మేడస్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం అనుసరించే విధానాలపై ఐక్యంగా ఉద్యమ చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, ఎస్కే ఇమామ్, ఉపేందర్,సామ సారయ్య, సుధాకర్, గురువయ్య, నరేందర్,నల్ల మాస వీరస్వామి,రవి,తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ రజతోత్సవ మహాసభ ప్రభబండి

## ప్రారంభించిన చల్లా ధర్మారెడ్డి..



తరంగాలు /సంగెం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు సంగెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభ బండి ని శనివారం ఉదయం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి గడప నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లి బీఆర్ఎస్ సత్తా చాటుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని తెలిపారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా జీవనం సాగించేలా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు చేపట్టినట్టు గుర్తుచేశారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని చెప్పారు. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. సొంత ప్రయోజనాల కోసం పార్టీని వదిలిపోయే వాళ్ల గురించి ఆలోచించాల్సిన అసరంలేదని తెలిపారు. గ్రామాల్లో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమి లేదని చెప్పారు.మేడారం జాతరను తలపించేలా ఎల్కతుర్తి సభ ఉంటుందని అన్నారు.సభకు వచ్చే వాహనాల కోసం 1,200 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.సభకు వచ్చే ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సారంగపాణి, మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, సాగర్ రెడ్డి, గుండేటి బాబు, జక్క మల్లయ్య, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మండల యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పహాల్ గావ్ మృతులకు కొవ్వొత్తుల ర్యాలీ తో సంఘీభావం



పర్వతగిరి,ఏప్రిల్ 26 (తరంగాలు): కాశ్మీర్ లోయలోని పహల్ గావ్ లో భారతీయ పౌరులపై ఉగ్రవాదుల జరిపిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి,మౌనం పాటించి నివాళులు అర్పించారు. తదనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. జమ్మూ కాశ్మీర్లో ప్రజలపై ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తునామని, మతోన్మాదులు పర్యాటకులను కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశంపై సంఘీభావం ప్రకటించడం పట్ల వర్షం వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను గుర్తించి,కఠినంగా శిక్షించి మరొక సారి ఇలాంటి దాడులు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ భూక్యా విజేందర్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలపల్లి గంగాధర్ రావు, మల్లికార్జున్,రవీందర్, వెంకన్న, కనుకరాజ్, భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్, భూక్య సురేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నపెల్లి శ్రావణ్, సంకినేని సునీల్, జంగా సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల హక్కులకై ఐక్యంగా ఉద్యమించాలి

## అన్నెబోయిన బిక్షపతి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్



జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 26,(తరంగాలు): మండల కేంద్రంలో పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో మండలంలో ఉన్న అన్ని మత్స్యకార సొసైటీ సభ్యులచే మండల సదస్సును నాయిని రామస్వామి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి హాజరై మాట్లాడారు మత్స్యకారులంతా తమ సమస్యల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో మత్స్యకారులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని కోరారు. మత్స్యకారులంతా చైతన్యమంతమై రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు కేంద్ర ప్రభుత్వం ఎన్సీడీసీల ద్వారా సొసైటీలకు రుణాలు అందించాలని అన్నారు.బీసీ కులగణనతో మత్స్యకారులకు మేలు చేకూరుస్తుందని ఇంకా గ్రామాలలో చదువుకున్న యువత ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత చేప పిల్లల పథకం మత్స్యకారులకు నిరుపయోగంగా మారుతుందని 30% సిడ్ కూడా అందడం లేదని అన్నారు దానికి బదులు సొసైటీలకు నగదు చెక్కులు అందజేయాలని డిమాండ్ చేశారు. చేపల ఉత్పత్తి చేస్తున్న మత్స్యకారులకు మార్కెట్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని జఫర్గడ్ మండల కేంద్రంలో అధునాతన చేపల మార్కెట్ ను నిర్మించాలని కోరారు. వీటితోపాటు సదస్సులో పలు డిమాండ్లను సదస్సు తీర్మానం చేసిందని అన్నారు.అర్హులైన వారికి రాజీవ్ యువ వికాసం వర్తింపజేసి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రతి మహిళా సొసైటీకి 90% సబ్సిడీతో 20 లక్షల రుణం అందించాలని ప్రమాదం జరిగి మరణించిన మత్స్యకారులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ప్రతి సొసైటీ సభ్యుడికి 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మండలంలో ఉన్న చెరువులు కుంటలను దేవాదుల నీటితో నింపాలని 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఎన్సీడీసీ ద్వారా సొసైటీ సభ్యులకు మోటారు వాహనాలు మరియు రుణాలు మంజూరు చేయాలని తదితర తీర్మానాలను సదస్సు ఆమోదించిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మత్స్య కార్మిక సంఘం నాయకులు చౌనబోయిన సోమనరసయ్య,పాక నరసయ్య, చిక్కుడు రామచంద్రు, సింగారపు వెంకటయ్య,మట్టిపల్లి బుచ్చయ్య,నీల నరసయ్య, చెన్నూరి రాజు,చెన్నూరి పాపయ్య,కాట కృష్ణ, యాతం శ్రీను, అన్నెపు రమేష్, నీల స్వదేశ్,సింగారపు రాజు, వివిధ సొసైటీ ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, డైరెక్టర్లు, సభ్యులు, పాల్గొన్నారు

## ఉగ్ర మూకల దాడుల్లో అమరులైన కుటుంబాలకు తండావాసుల ప్రగాఢ సంతాపం



చెన్నారావుపేట ఏప్రిల్ 26 (తరంగాలు) చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామ శివారు సూర్యాపేట తండాలో డీలర్ రఘు, మాజీ సర్పంచ్ ధరావత్ కిషన్ ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ పహాల్గా%శీ% ప్రాంతంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్నా తీవ్రవాదుల దుషర్యను తండావాసులు ఖండించారు. ఉగ్రవాద దాడి ఘటనపై తండా ప్రజలు రోడ్డుపై జాతీయ జెండాలతో నిరసన తెలిపి ప్రగాడ సానుభూతి వ్యక్తంజేశారు. ఇంతటి దారుణానికి పాల్పడిన కిరాతకులను పట్టుకొని శిక్షించాలని తండావాసులు అన్నారు. అక్కడ పోలీసులు భద్రత దళాలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి. ఇటువంటి దారుణమైన నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం తండాప్రజలు మరణించిన వారి కుటుంబాలకు ఆత్మకు శాంతి కలగా లనిమౌనంపాటించినివాళులర్పించారు. కార్యక్రవ ంలో మోతిలాల్, స్వామి, రవి, దేవేందర్, కళ్యాణ్, వెంకటేష్, చంటి, కిషన్, బాలు, తుల్చా రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

### మృతులకు ఘన నివాళి



గణపురం ఏప్రిల్ 26 తరంగాలు: ఉగ్రదాడిని ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శివశంకర్ గౌడ్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఎస్సీ ఎస్టీ స్టేట్ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్, కసిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇమ్మడి వెంకటేశ్వర్లు దూడపాక దుర్గయ్య దూడపాక అఖిల్ చిలువేరు ఉదయాకర్ పోశాల మహేష్ మూల రఘు తిక్క రాధాకృష్ణ రత్నం కృష్ణ శనిగరపు ఆనందం శ్రీకాంత్ ఎస్ కే యూసఫ్ శ్రీనివాస్ రామకృష్ణ కొమురయ్య సామెల్ సంపత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడుజరిగే రజతోత్సవ సభకు భారీగా తరలి రండి

### సభను విజవంతం చేయండి...

### కేసముద్రం మండల బిఆర్ఎస్ పార్టీ రైతు అధ్యక్షులు సంకె పెల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు



కేసముద్రం,ఏప్రిల్ 26, (తరంగాలు) ఆదివారం వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కార్యక్రమాన్ని మన మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో విజయం వంతం చేయాలని కేసముద్రం మండల రైతులకు పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో అనేక ఒడుదుడుకులను ఎదుర్కొని మూడునర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కేసీఆర్ కు తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటారని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి ప్రపంచ దేశాలలో ఏ రాష్ట్రంలో కూడా జరగలేదని, రైతులకు, పేద మధ్యతరగతి కుటుంబాలకు అనేక రకాలుగా మేలు జరిగిందని పేర్కొన్నారు, మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యేందుకు మన వంతు కృషి చేయాలని, కేసముద్రం మండలం రైతులు ముందుకు రావాలని కేసముద్రం మండల బిఆర్ఎస్ రైతు అధ్యక్షులు సంకె పెల్లి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

## రజతోత్సవాలకు ముస్తాబైన నర్సంపేట



నర్సంపేట ఏప్రిల్ 26 తరంగాలు: బి ఆర్ ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా రజతోత్సవాలకు సిద్ధమవుతోంది రజతోత్సవాల సందర్భంగా నర్సంపేట పట్టణం గులాబీ తోరణాలతో పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ శనివారం మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ రజితోత్సవాలకు వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు పట్టణ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్ళనున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో పార్టీ జెండా గద్దెలకు రంగులు వేసి తోరణాలు కట్టి ఆదివారం జరిగే పార్టీ పండుగకు సిద్ధం చేసినట్లు తెలిపారు ఆదివారం ఉదయం 25 సంవత్సరాల పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు అమరవీరుల స్తూపం వద్ద జెండా ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు బి ఆర్ ఎస్ పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వరంగల్ జిల్లా ఎలకతుర్తి లో జరిగే రజతోత్సవ బహిరంగ సభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళుతున్నారని తెలిపారు నేడు ఉదయం అమరవీరుల స్థూపం వద్ద జరిగే పార్టీ జెండా ఆవిష్కరణలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్ పట్టణ ఉపాధ్యక్షుడు బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్ రెడ్డి పట్టణ కార్యదర్శి వేణు మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె ఇర్ఫాన్ మండల సోషల్ మీడియా ఇన్చార్జి బగ్గిరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు

## జీవ వైవిధ్యంలో కీలక పాత్ర పోషించే పశు వైద్యుల సేవలు చాలా గొప్పవి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### మూగ జీవాలతో పాటు ప్రజల ఆరోగ్యం,శ్రేయస్సును కాపాడటంలో పశువైద్యుల పాత్ర కీలకం



ఖమ్మం జిల్లా బ్యూరో:ఏప్రిల్ 26(తరంగాలు) ఖమ్మం: పశు పాలకులకు మార్గదర్శకులుగా,మూగ జీవాల పాలిట ప్రాణ దాతలుగా,జీవవైవిధ్యంలో కీలక పాత్ర పోషించే పశువైద్యుల సేవ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే నని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం స్థానిక డిపిఆర్సీ భవనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పశువైద్య దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, అక్కడ ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరంలో కలెక్టర్ రక్తదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మానవాళికి ప్రత్యక్షంగా ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశువైద్యులు, పశువైద్య శాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళసేవలను మననం చేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశువైద్య దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.మన దేశంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసాయమని,దీంతోపాటు పశుపోషణ వారి మనుగడలో కీలకమైనదని అన్నారు.వ్యవసాయంతో పాటు,వ్యవసాయ ఆధారిత పనులు చేసే సాంప్రదాయం మన దేశంలో ఉండేదని,వ్యవసాయంలో వాతావరణం,ఇతర ప్రతికూల పరిస్థితుల్లో నష్టం వస్తే రైతులు,పశుపోషణ,అనుబంధ రంగాలతో నిలద్రొక్కుకునే వారని తెలిపారు. బ్రిటిష్ వారు వచ్చాక,వాణిజ్య వ్యవసాయం వైపు మొగ్గుజూపి,స్థానిక వ్యవసాయాన్ని నాశనం చేసి,సాంప్రదాయం మెల్ల మెల్లగా తగ్గుతూ వచ్చిందని అన్నారు.ఆహార భద్రతను నిర్ధారించడం, జూనోటిక్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడం,జంతువుల ఆరోగ్యం,శ్రేయస్సు ను ప్రోత్సహించడంలో పశువైద్య నిపుణుల గొప్ప బాధ్యతను గుర్తించడం కోసం ఈ రోజు వేదికగా ఉంటుందన్నారు.పశువైద్యులు చేసే పని ఎంత ముఖ్యమో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.సమాజాన్ని పశుసంవర్ధక శాఖ కాపాడుతుందని కలెక్టర్ తెలిపారు.సమాజంలో ఉన్న మూగజీవాలపై పశువైద్యులు చూపే దయ,కరుణ,మిగతా వారిలో ఉంటే,గొడవలు,కోపాలు సమాజంలో వుండేవి కావన్నారు. వ్యవసాయం,సమాజాన్ని ఆదుకునే శాఖకు రైతుల తరఫున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.పశుసంవర్ధక శాఖను ఆదుకునే బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని,గ్రామీణ పశు కేంద్రాల్లో టాయిలెట్ల నిర్మాణం చేస్తామని,కావాల్సిన పరికరాలను అందజేస్తామని కలెక్టర్ అన్నారు.సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రపంచంలో వ్యవసాయం సబ్సిడీలపై ఆధారపడివున్నదని,వ్యవసాయ అనుబంధ రంగాలకు మన దేశంలో ఊతం ఇచ్చి,అభివృద్ధి పరిస్తే,ప్రపంచంలో వ్యవసాయంతో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశం నిలుస్తుందని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా.కె.వెంకటనారాయణ,జిల్లాలో పశుసంవర్ధక శాఖ పరిస్థితి,చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకుని పశువైద్యులు ప్రతిజ్ఞ చేశారు.అంతకుముందు జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి కి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకొని చేపట్టిన రక్తదాన శిబిరంలో పశువైద్యులతో పాటు,జిల్లా కలెక్టర్ కూడా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.వెంకటేశ్వర్లు,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా.పురంధర్,పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డా.శ్రీరమణి,రాష్ట్ర పశువైద్యుల సంఘం అధ్యక్షులు డా.రమేష్ బాబు,పశువైద్య అధికారుల సంఘం అధ్యక్షులు డా.శ్రీనివాస శెట్టి,ఏడి లు డా.కిషోర్,డా. ప్రదీప్,డా.ఉపేందర్,డా.రాజా,వెటర్నరీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెహల్గాం మృతులకు జర్నలిస్టుల నివాళులు

### అమాయకులపై దాడి మానవత్వాన్ని మంటగలిపింది

### ఎస్సై గాజుల మురళీధర్ రాజ్




కేసముద్రం, ఏప్రిల్ 26, (తరంగాలు)కాశ్మీర్ లోని పెహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కేసముద్రం మున్సిపాలిటీ లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ వెలిగించి మౌనం పాటించారు. పెహల్గాంలో టెర్రర్ అటాక్ ను ఖండిస్తూ మార్కెట్ ముందు నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని చేపట్టారు.ఈ సందర్భంగా ఉగ్రదాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మురళీధర్ రాజ్ మాట్లాడుతూ... అమాయకులపై దాడి మానవత్వాన్ని మంటగలిపిందని,శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్ర వాదులు దాడులకు పాల్పడడం హేయనీయమైన చర్య అని వారు పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టు సత్యనారాయణ మాట్లాడుతూ... పర్యాటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని జరిగిన ఉగ్రవాద దాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. కుటుంబ సమేతంగా విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు అనంతరం అమరులైన మృతుల కుటుంబాలకు జర్నలిస్టులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేల్పుల రాజు యాదవ్, జర్నలిస్టులు గాజుల రవి,మిట్టగడుపుల మహేందర్,పి.రవిచంద్ర,శీలం దామోదర్,వేల్పుల రేవంత్,గంధసిరి యాకన్న, చంద్రగిరి వంశీకృష్ణ, సోమారపు శ్రీరాములు,జన్ను శ్రీనివాస్, లు పాల్గొనగా ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు మద్దతు తెలిపారు.

## పహల్గామ్ దాడిని ఖండించిన బి.ఆర్.ఎస్

### మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన నాయకులు



నర్సంపేట ఏప్రిల్ 26 తరంగాలు : జమ్ము కాశ్మీర్ లోని పహేల్గామ పర్యాటక ప్రాంతంలో జరిగిన ఉగ్రమూకలు పర్యాటకులపై జరిపిన కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ బీ ఆర్ ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో శనివారం మౌనం పాటించి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ లో మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ వైఫల్యంతో ఈ ఘటన జరిగిందని నిఘా వర్గాలు హెచ్చరించినా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఉండటం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా అందజేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని కూపటివేలతో పెకిలించి అంతమొందిస్తామని బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి చెబుతూ రాజకీయాలకు వాడుకుంటుందే తప్ప ఆచరణలో సాధ్యం కావడంలేదని గతంలో జరిగిన పుల్వామా దాడి నుండి నేటి వరకు దేశంలో అనేకచోట్ల ఇలాంటి మారణ హోమాలు జరగటమే నిదర్శనమని అన్నారు. దేశ భద్రత కోసం ఉగ్రవాదాన్ని అంతమొందించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నా బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు సీనియర్ నాయకులు రామారావు మాజీ కౌన్సిలర్లు బండి రమేష్ మండల శ్రీనివాస్ శివరాత్రి స్వామి వాసం సాంబయ్య దేవోజు సదానందం పెండెం వెంకటేశ్వర్లు బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరి స్వామి పట్టణ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు పైసా ప్రవీణ్ కుమార్ వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి సంపంగి సాలయ్య పెరుమాండ్ల రవి రావుల సతీష్ రాయరాకుల సారంగం రచ్చ రఘు కొంకిస కుమార్ రుద్రారపు పైడయ్య గుండెబోయిన కోటి బాబు గౌడ సంఘం అధ్యక్షుడు గిరగాని సాంబయ్య నాయకులు తోట సదానందం గోనెల కర్ణాకర్ మద్దెల సాంబయ్య బోలె పాషా రాపోలు రాములు రాపోలు శ్రీను రాపోలు సురేందర్ తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
ఆదివారం 27-4 -2025

## శ్రీనగర్ నుంచి విమాన టిక్కెట్లు రద్దు

### వెనక్కి వచ్చేస్తున్న పర్యాటకులు

శ్రీనగర్,ఏప్రిల్26 కశ్మీర్ పర్యాటకం ఒక్క దెబ్బకు కుదేలవుతుంది. పహల్గావ్ ఘటనతో టూరిస్టులు వెనక్కి తగ్గుతున్నారు. కశ్మీర్ హోటళ్ళ నుంచి ఫ్యూచర్ క్రెడిట్ అవకాశాలు ఇచ్చాయి. ఇప్పుడు బుక్ చేసుకున్నవి వచ్చే సీజన్ వరకూ రిజర్వులో ఉంచుకునే అవకాశం కల్పించాయి. విమాన టికెట్లు రద్దు చేసుకుంటే మొత్తం సొమ్మును విమానయాన సంస్థలు తిరిగి ఇచ్చేస్తున్నాయి. విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చేసిన ఏర్పాటుతో టూరిస్టులకు ఊరట లభించింది. ప్రత్యేక ఆఫర్లు ఇచ్చినా పర్యటకులు ఉండడానికి సిద్ధంగా లేమని అంటున్నారు . మరో మూడు నెలల వరకూ కశ్మీర్ పర్యాటకంలో నిస్తేజం తప్పదని స్థానికులు అంటున్నారు. అమర్‌నాథ్ యాత్రికులు సైతం వెనకడుగు వేస్తున్నారు.

ఇదిలా ఉండగా.. పహల్గాం ఘటనలో ఏపీకి చెందిన చంద్రమౌళి మృతి చెందారు. బుధవారం రాత్రి చంద్రమౌళి మృత దేహానికి విశాఖ ఎయిర్ పోర్టులో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. గురువారం పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చంద్రమౌళి ఇంటికి వచ్చి ఆయనకు నివాళులు అర్పించి చంద్రమౌళి భార్యను పరామర్శించారు. చంద్రమౌళి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందజేసింది. విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చంద్రమౌళి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కును అందజేశారు.

## మాజీ ఎంపి బుట్టా రేణుకకు ఎల్ఐసి షాక్

### రుణాల రికవరీకి ఆస్తుల వేలానికి సిద్ధం




కర్నూలు,ఏప్రిల్26 ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగం ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పును తీసుకున్న కేసులో వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతుల నుంచి రికవరీకి రంగం సిద్ధం అయ్యింది. తీసుకున్న అప్పుడు ఈ దంపతులు తిరిగి చెల్లించ లేదు. దీంతో వారి ఆస్తులను వేలం వేసే దిశగా సంస్థ అడుగులు వేస్తోంది. కొంత కాలం పాటు కిస్తీలు సక్రమంగానే వీరు చెల్లించారు. కానీ గత ఐదేళ్లగా వీరు ముఖం చాటేశారు. సంస్థ ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపి.. వారితో చర్చించినా లాభం లేకుండా పోయింది. దీంతో వారి ఆస్తులను వేలం వేసేందుకు ఎల్ఐసీ చర్యలు చేపట్టింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు 2018లో 15 ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్ కార్యకలాపాలకు ఆ రుణాన్ని వినియోగించారు. ఈ రుణంపై సుమారు రూ.40 కోట్ల వరకు చెల్లించారు. అసలు,వడ్డీ కలిపి ఇంకా రూ. 340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వడ్డీ భారం ఎక్కువగా ఉన్నందున కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీషెడ్యూలు చేయాలని వారు కోరారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రతిపాదన ఉందని హెచ్ఎఫ్ఎల్ ప్రతినిధులు అంగీకరించ లేదు. ఆ క్రమంలో పలు ప్రతిపాదనలను సంస్థ ప్రతినిధుల ఎదుట ఆ దంపతులు ఎదుట ఉంచారు. అందుకు వారు సమ్మతించలేదు. దీంతో బుట్టా రేణుక దంపతులకు చెందిన బంజారాహిల్స్‌లోని ఐదువేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7,205 చ.గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికీ సైతం స్పందన లేదు. ఈ నేపథ్యంలో ఈ ఆస్తులను మరోసారి వేలానికీ ప్రయత్నిస్తున్నారు. వీరి ఆస్తులను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తే అవకాశముందని భయంతో ఎవరు ముందుకు రావడం లేదనే ఓ చర్చ సైతం సాగుతోంది.

## ఘనంగా మేడు వేడుకల నిర్వహణ


కడప,ఏప్రిల్26:జిల్లా వ్యాప్తంగా మే ఒకటో తేదీ నిర్వహించే మేడే వేడుకలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, మనోహర్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ కార్మికులు, నాయకులు 36 మండలాల్లో జెండాలు ఆవిష్కరించాలని తెలిపారు. ర్యాలీ, సభలు నిర్వహించాలని చెప్పారు. కార్మికవాడల్లో పట్టణాల్లో, నివాస ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ఉన్న ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని తెలిపారు. 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల కార్యక్రమాలకు విభజించారని గుర్తు చేశారు. ఈ హక్కును కాలరాయడం దుర్మార్గమని చెప్పారు. 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టు-కుని మే 20న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, జిల్లా కమిటీ- సభ్యులు గోపి, పవన్, కొండయ్య పాల్గొన్నారు.

# అహ్మదాబాద్‌లో పోలీసుల విస్తృత గాలింపు

### 400 మందికి పైగా అనుమానాస్పదుల గుర్తింపు- వారిలో 127మంది అక్రమ బంగ్లాదేశీయులు



గాంధీనగర్,ఏప్రిల్26 జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో భారత్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అందులోభాగంగా దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరవ్యాప్తంగా శనివారం క్రైమ్ బ్రాంచ్ అధ్వర్యంలో ముమ్మర తనిఖీలు, సోదాలు నిర్వహించింది. అందులోభాగంగా 400 మందికిపైగా అనుమానాస్పద వలసదారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విచారించారు. వీరిలో 127 మంది బంగ్లా దేశీయులు అక్రమంగా దేశంలో నివసిస్తున్నట్లు గుర్తించారు. విచారణ అనంతరం వారి వారి ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశించామని అహ్మదాబాద్ - బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియన్ వెల్లడించారు. అహ్మదాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ వలసదారులను పట్టుకోవడానికి ఈ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు డీసీపీ సోదాహరణంగా వివరించారు.జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దీంతో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది.దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయారాష్ట్రాల్లో నివసిస్తున్న అక్రమ వలసదారులు మరి ముఖ్యంగా పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని వారిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అహ్మదాబాద్‌లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రవే ంయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను భారత్‌లోని పలు దేశాల రాయబారులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ



అందజేసిన విషయం విదితమే.

## కాంగ్రెస్ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి



చెన్నారావుపేట ఏప్రిల్ 26 (తరంగాలు)చెన్నారావుపేట మండలం పాపయ్య పేటకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు.కంచ కట్టయ్య. అనారో గ్యంతో మృతిచెందగా మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను మరియు కుమారులను కంచ మల్లయ్య. కంచ కుమారస్వామి. పరామర్శించిన పాపయ్యపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాపయ్యపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్. మండల రవి. ఉప్పరి కొమురయ్య. కుండే భద్రయ్య. జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు కన్నం సందీప్ అబ్బా దాసి సదాకర్. కన్నం కుమార్. సుర లింగమూర్తి. తిక్క ప్రకాష్. అలవాల అశోక్. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఐసిడిఎస్ పోషణ పక్షం ముగింపు కార్యక్రమం




జఫర్గడ్ ప్రతినిధి,ఏప్రిల్ 26, ( తరంగాలు): మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామం లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమం లో బాగంగా ప్రిస్కూల్ డే ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమని కిముఖ్యఅతిధిగా సెక్టర్ సూపరవైజార్ టీ. అనిత పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారుమాట్లాడుతా ఏ ల్ కేజీ.,యూకేజీ పిల్లలకు ఆటపాటలతో విద్య నిర్పించాలని, గర్భిణీలు బాలింతలు బలమైన ఆహారం తీసుకోవాలి ఆకుకూరలు, కురుగాయాలు పప్పులు ప్రోటీన్స్ ఏకువగా వుండే పాలు పండ్లు వంటివి ఏకువగా తీసుకోవాలని వారు గర్భిణీ లకు బాలింతలకు అవగాహనా చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్. యం.శారద,టీ రాజమణి,సి హెచ్ విజయలక్ష్మి,ఎండీ. జరినాబేగం, ఆయా లు ఆర్ సాయమ్మ,ఇ.వినోద టీ.నాగలక్ష్మి పిల్లలు,తల్లులు,గర్భిణీ లు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మరక్షణ మన శ్వాస కావాలి!

తిరుమల,ఏప్రిల్26 ధర్మోరక్షతి రక్షితః అన్నారు. అంటే ధర్మాన్ని మనం రక్షిస్తేనే ..ధర్మం మనలను రక్షిస్తుంది. ధర్మ రోణ అన్నది నిత్యం అలవాటు కావాలి. ఆచరణలోకి తేవాలి. అప్పుడు మనం కాల ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా ధర్మం చేత కాపాడబడతాం. అందుకే ధర్మోరక్షతి రక్షితః అన్నారు.ప్రజల్లో ధర్మం పట్ల అనురక్తి కపెరగాలి. నిత్యం స్వార్థ చింతనే కాకుండా ధర్మ చింతన చేయడం అలవాటు చేసుకోవాలి. ఏది ధర్మమో అది ఆచరణకు పూనుకోవాలి. అందరూ ఆలోచించి అమలు చేసుకోవాల్సిన కార్యం. ఇది కలియుగం. యుగధర్మం ప్రకారం మూడు భాగాలు అధర్మం. ఒక భాగం ధర్మం. ధర్మాధర్మ విచక్షణ కలవారెవరైనా లౌకిక వ్యవహార సరళిని పరిశీలిస్తే యుగ ధర్మ ప్రభావం స్పష్టంగా కనపడుతుంది. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మపక్షపాతియైన భగవంతుడు మనను కాపాడుతాడు. భగవంతుడు సత్పురుష పక్షపాతి కావున సత్సాంగత్యము చేసిన మనను కూడా రక్షిస్తాడు. దాని వలన మనకు కలిగే లాభం.. అనంతం, అపరిమితం. అంటే సత్సాంగత్యం మాత్రమే మనలను కష్టాల నుంచి కాపాడుతుంది. ఇలాంటి సందర్భంలో.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనే మాట స్ఫురిస్తుంది. 'ధర్మాన్ని నెలకొల్పడానికి ప్రతియుగంలో అవతరిస్తాను' అన్న భగవద్వాక్యం ప్రకారం.. ధర్మమే జయించగలదు.అందుకే మన పెద్దలు అందుకే మన పెద్దలు సత్సాంగత్యం అవసరమని చెప్పారు. సత్సాంగత్యం వల్ల మానవుడు పొందవలసిన సకల శుభాలూ పొందగలడు. వ్యక్తులు సంస్కరింప బడితే సమాజం బాగుపడుతుంది. అప్పుడు దేశం సుఖశాంతులతో వర్థిల్లుతుంది.సత్పురుషులైన సప్తర్షులను కలవడం వలనే బోయవాడు వాల్మీకిగా మారి ప్రపంచప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్య రచన చేయగలిగాడు. నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడం వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది. పూలలో దాగుండే కొన్ని చిన్న కీటకాలు ఆ పరమేశ్వరుని శిరోభాగమును చేరగలుగుతున్నాయి. కాబట్టి, మానవులు సత్సాంగత్యం ద్వారా సత్ఫలితాలు పొందగలరని గుర్తుంచుకోవాలి. మంచి పనులు చేయడంతో పాటు, మంచి వ్యక్తులతో సావాసం చేస్తేనే మన మంచికి సార్థకత ఉంటుంది.

## హర్యానాలో దారుణ ఘటన

చండీగఢ్,ఏప్రిల్26 రేపిస్టులు దారుణానికి ఒడిగట్టారు. బిడ్డను చంపి తల్లిపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన హర్యానాలోని జీంద్‌లో కలకలం రేపింది. జరిగింది. గత మంగళవారం రాత్రి భర్త లేని సమయం చూసి గుడిసెలోకి నలుగురు దుండగులు చొరబడ్డారు. ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రపోతున్న తల్లి పై దాడి చేశారు. ఆమెతోపాటు అయిదేళ్ల చిన్నారిని పక్కనే ఉన్న చెత్తకుప్ప వద్దకు ఎత్తుకెళ్లారు. అక్కడ చిన్నారి గొంతునులిమి
హత్య చేసి చెత్త కుప్పలో పడేశారు.

బాధితురాలిపై నలుగురూ అత్యాచారానికి పాల్పడ్డారు. తర్వాత అపస్మారక స్థితిలో ఉన్న మహిళను అక్కడే వదిలేసి పారిపోయారు. చిన్నారి మృతదేహం రాత్రంతా చెత్తకుప్పలోనే ఉంది. గురువారం స్పృహలోకి వచ్చిన మహిళ జరిగిన దారుణాన్ని పోలీసులకు వెల్లడించింది. నిందితుల్లో అమిత్ అనే వ్యక్తితోపాటు-ముగ్గురు మైనర్లు ఉన్నట్లు ఎస్.ఐ. యశ్‌వీర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.




## రిలయన్స్ ఆదాయం రూ.10 లక్షల కోట్లు

- ఒక్కో షేరుకు రూ.5.5 డివిడెండ్
- రూ.25,000 కోట్ల సమీకరణ

ముంబై: దేశీయ ప్రైవేట్ రంగ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఆర్థిక ఫలితాలు మార్కెట్ అంచనాలను మించాయి. మార్చితో ముగిసిన 2024-25 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఆర్ఐఎల్ ఏకీకృత నికర లాభం రూ.19,407 కోట్లకు (ఒక్కో షేరుకు రూ.14.34) చేరింది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇదే కాలానికి నమోదైన రూ.18,951 కోట్ల (ఒక్కో షేరుకు రూ.14) లాభంతో పోలిస్తే 2.4 శాతం పెరిగింది. 2024-25లోనే డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఆర్జించిన రూ.18,540 కోట్ల లాభంతో పోల్చినా మెరుగైన వృద్ధిని నమోదు చేసింది.




## వార్ వర్రీస్

- భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు..
- సెన్సెక్స్ ఒకదశలో 1,196 పాయింట్లు డౌన్
- చివరికి 589 పాయింట్ల నష్టంతో సరి
- 2 రోజుల్లో రూ.8.88 లక్షల కోట్ల నష్టం

ముంబై: కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై తీవ్రవాదుల దాడి అనంతరం భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇది రెండు దేశాల మధ్య యుద్ధానికి దారి తీయవచ్చన్న భయాలు శుక్రవారం మార్కెట్లను కుదిపేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్ కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో సూచీ 1,195.62 పాయింట్లు (1.49 శాతం) క్షీణించి 78,605.81 వద్దకు జారుకుంది. చివరికి 588.90 పాయింట్ల (0.74 శాతం) నష్టంతో 79,212.53 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 207.35 పాయింట్లు (0.86 శాతం) పతనమై 24,039.35 వద్ద ముగిసింది. సూచీలు నష్టపోవడం వరుసగా ఇది రెండో రోజు. ఈ రెండు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 903.96 పాయింట్లు (1.12 శాతం) కోల్పోయింది. ఈక్విటీ మదుపరుల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8.88 లక్షల కోట్లు తగ్గి రూ.421.58 లక్షల కోట్లకు (4.93 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 8 పైసలు తగ్గి రూ.85.41 వద్ద ముగిసింది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ మడిచమురు పీపా ధర ఒక దశలో 0.66 శాతం తగ్గి 66.11 డాలర్లకు దిగివచ్చింది.

పబ్లిక్ ఇష్యూకు కెనరా రొబెకో ఏఎంసీ

కెనరా రొబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ) తొలి పబ్లిక్



ఆఫరింగ్ (ఐపీఓ)కు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు సమర్పించింది. ఐపీఓలో భాగంగా ప్రమోటర్లకు చెందిన 4.98 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నట్లు ముసాయిదా పత్రాల్లో కంపెనీ వెల్లడించింది. కంపెనీ ప్రమోటర్లైన కెనరా బ్యాంక్ 2.59 కోట్ల షేర్లు, ఓరిక్స్ కార్పొరేషన్ యూరప (గతంలో రొబెకో గ్రూప్) 2.39 కోట్ల షేర్లను విక్రయించనున్నాయి. కెనరా రొబెకో ఏఎంసీలో కెనరా బ్యాంక్ 51 శాతం, ఓరిక్స్ కార్పొరేషన్ 49 శాతం వాటా కలిగి ఉన్నాయి.

## పసిడి ధరల్లో స్వల్ప పెరుగుదల



పసిడి ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచే సుకుంది. అయితే, డాలర్ బలపడ ుతోందన్న అంచనాల నడుమ ఎమ్‌సీఎక్స్ జూన్ కాంట్రాక్ట్ ధర తగ్గింది.బంగారం ధరలు మళ్లీ స్వల్పంగా పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో గురువారంతో పోలిస్తే శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.50 మేర పెరిగి రూ.98,290కు చేరుకుంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర కూడా రూ.100 మేర పెరిగి రూ.90,100 చేరుకుంది. లఖ్‌నవూలో కూడా పసిడి ధరలు స్వల్పంగా పెరిగాయి. ముంబై, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, అహ్మదాబాద్, కోల్‌కతాలో మాత్రం గురువారం ముగింపుతో పోలిస్తే శుక్రవారం ఎలాంటి మార్పు లేదు. ఇక ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.103,500గా ఉంది.మరోవైపు, ఎమ్‌సీఎక్స్ గోల్డ్ ఫ్యూచర్ కాంట్రాక్ట్ కూడా తగ్గాయి. అమెరికా డాలర్ బలపడటంతో పాటు చైనాతో వాణిజ్య పరమైన ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నాయన్న భావన ఫ్యూచర్స్ గోల్డ్ ధరలు తగ్గేలా చేసింది. శుక్రవారం సాయంత్రానికి ఎమ్‌సీఎక్స్ గోల్డ్ జూన్ కాంట్రాక్ట్ ధర 10 గ్రాములకు రూ.839 మేర తగ్గి రూ.95,073కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో కూడా ఇదే ట్రెండ్ కనిపించింది. న్యూయార్క్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఔన్సు 1.20 శాతం మేర తగ్గి 3308.34 డాలర్లు చేరింది. అయితే, ధరలు మళ్లీ పెరిగే ఛాన్స్ ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## సాయి కిశోర్ ప్రదర్శన నన్ను బాగా ఆకట్టుకుంది



కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టో ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవ ప్రదర్శన చేస్తూ అభిమానులను నిరాశపరుస్తోంది. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో ఆరింటిలో ఓడి పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో నిలిచింది. అయితే తాజాగా చెపాక్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచులో విజయం సాధించి ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవం చేసుకుంది. అయితే మ్యాచ్ అనంతరం ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి కీలక వ్యాఖ్యలు చేశారు. తమ జట్టు.. మెగా వేలంలో ఓ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ను దక్కించుకునేందుకు తీవ్రంగా పోటీ పడిందని, కానీ కొనుగోలు చేయలేక పోయిందని చెప్పాడు.గుజరాత్ టైటాన్స్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ రవిశ్రీనివాసన్ సాయి కిశోర్ ప్రదర్శన తనను బాగా ఆకట్టుకుందని తెలిపాడు హెడ్ కోచ్ డేనియల్ వెట్టోరి. "కిశోర్ కు మంచి భవిష్యత్ ఉంది. అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ముంబై జట్టులో మిచెల్ శాంట్నర్, పంజాబ్ కింగ్స్ తరఫున హర్‌ప్రీత్ బ్రార్ మంచిగా ఆడుతున్నారు. ఇక సాయి కిశోర్ అద్భుతం. మెగా వేలంలో అతడిని కొనుగోలు చేసేందుకు బాగా ప్రయత్నించాం. చాలా దగ్గరి వరకు వెళ్లాం. అతడు మా జట్టులో ఉండాలని కోరుకున్నాం. పరిమిత ఓవర్ల క్రికెట్ లో మంచి బౌలర్‌కు కావాల్సిన అన్ని లక్షణాలు ఆయనలో ఉన్నాయి. అతడు చాలా ధైర్యంగా ఆడతాడు. బంతిని బాగా తిప్పగలిగే సామర్థ్యం ఉంది. పేస్ మార్చగలిగే సామర్థ్యం ఉంది. ఇతడు ఆడే విధానం.. ఇతర స్పిన్నర్లుకు ఓ టెంప్లెట్ సెట్ చేస్తుంది. పోటీ పడి మరీ ఎలా విజయం సాధించొచ్చో అతడు చూపించగలడు. మంచి బ్యాటింగ్ పిచ్‌లపై కూడా అతడు మంచి ప్రదర్శన చేశాడు," అని వెట్టోరీ పేర్కొన్నాడు.ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్ వర్సెస్ హైదరాబాద్ జట్టు మధ్య జరిగిన మ్యాచులో కిశోర్.. నితీశ్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్ వికెట్లు తీశాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 24 పరుగులే ఇచ్చాడు. దీని గురించి వెట్టోరీ మాట్లాడుతూ.. "అతడు హైదరాబాద్ కు వచ్చి మా జట్టుపై అద్భుతంగా, అసాధారమైన బౌలింగ్ చేశాడు. అతడు అద్భుతంగా రాణిస్తున్నాడని నేను అనుకుంటున్నాను." అని వెట్టోరి అన్నాడు. కాగా, వేలంలో గుజరాత్ టైటాన్స్.. రైట్ టు మ్యాచ్ కార్డ్ ఉపయోగించి కిశోర్ ను రూ.2 కోట్లకు దక్కించుకుంది.

## ధోనీని బ్లేమ్ చేయొద్దు!

### సీఎస్కే జట్టు కూర్పుపై ధోనీకి సంబంధం లేదు

### మాజీ ప్లేయర్ సురేశ్ రైనా

2025 ఐపీఎల్ చెన్నై సూపర్ కింగ్స్ పేలవ ప్రదర్శనతో ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. తొమ్మిదింట్లో ఏడు ఓటములతో సీఎస్కే దాదాపు ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. అయితే సీఎస్కే జట్టు కూర్పు, వేలంలో ఆటగాళ్ల కొనుగోలుపై ఆ టీమ్ మాజీ ప్లేయర్ సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. మెగా వేలంలో సరైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవడంలో సీఎస్కే చురుగ్గా వ్యవహరింలేదని రైనా వ్యాఖ్యానించాడు. అయితే ధోనీ ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనేవాడు కాదని గుర్తు చేశాడు.'కాశీ సర్‌కు అడ్మినిస్ట్రేషన్‌వలో 30ఏళ్లకు అనుభవం ఉంది. క్రికెట్ వ్యవహారాలు, ఆటగాళ్లను ఎలా కొనుగోలు చేయాలి, గ్రూప్‌ను ఎలా నిర్వహించాలనే విషయాలపై రూపా మేడమ్‌కు పట్టు ఉంది. అయితే ఈసారి మాత్రం ఎంపిక సరైన విధంగా ఉన్నట్లు అనిపించలేదు. ఇదే అందరి అభిప్రాయం. ధోనీ ఉన్నా కూడా ఇలా ఎందుకు జరిగిందని కొందరు అడుగుతారు. నిజాయతీగా చెప్పాలంటే నేను ఎప్పుడు కూడా వేలంలో పాల్గొనలేదు. ఆ చర్చల్లో భాగం కాలేదు. ఎప్పుడైనా సరే నేను రిటైన్ చేసుకున్న ప్లేయర్ల గురించే మాట్లాడేవాడిని. ధోనీ కూడా తన నిర్ణయం



చెప్పేవాడు. కానీ వేలంలో ఎప్పుడూ భాగం కాలేదు''కోర్ గ్రూప్‌లోని సభ్యులే వేలంలో పాల్గొంటారు. వేలానికి ధోనీ హాజరుకాడు. ఓ నలుగైదుగురు పేర్లను మాత్రమే సూచిస్తాడు. ఎవరిని రిటైన్ చేసుకోవాలో చెబుతాడు. 43 ఏళ్ల వయసులో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన ధోనీ కష్టపడితే మిగిలిన పది మంది ఏం చేస్తున్నారు? అందులో కొందరికి రూ.18 కోట్లు, రూ.17 కోట్లు, రూ.12 కోట్లు దక్కాయి. మేనేజ్‌మెంట్ నమ్మి అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. కానీ, పదే పదే అదే తప్పులతో ఫెయిల్ అవ్వడం చూస్తున్నాం' అని రైనా పేర్కొన్నాడు.అలాగే ధోనీ ఉన్నప్పటికీ మిగిలిన ఆటగాళ్లు రాణిస్తేనే గెలవడం సాధ్యమని పేర్కొన్నాడు. కాగా, ఈ సీజన్?లో చెన్నై ఇప్పటివరకు 9 మ్యాచ్?లు ఆడగా, కేవలం రెండే విజయాలు నమోదు చేసింది. 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది.

## ఐపీఎల్‌లో 300 పరుగులు సాధించవచ్చు



కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ రింకూ సింగ్ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 44వ మ్యాచ్‌కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ డాషింగ్ బ్యాటర్ రింకూ సింగ్ ఓ కీలక ప్రకటన చేశాడు. ఐపీఎల్‌లో 300 పరుగులు సాధించవచ్చని ఈ స్టార్ ఆటగాడు చెప్పుకొచ్చాడు. ఇది కాకుండా రింకూ సింగ్ తన బ్యాటింగ్ స్థానం గురించి కూడా వెల్లడించాడు. జియో హాట్‌స్టార్‌తో జరిగిన ప్రత్యేక సంభాషణలో జెన్ బోల్డ్ స్టార్ రింకూ సింగ్ ఫినిషర్‌గా తన పాత్ర గురించి మాట్లాడాడు. రింకూ సింగ్ ఎంఎస్ ధోని నుంచి నేర్చుకున్న దాని గురించి కూడా చెప్పుకొచ్చాడు.తాను సాధారణంగా 5 లేదా 6వ స్థానంలో బ్యాటింగ్ చేస్తానని చెప్పాడు. దానికి అలవాటుపడినట్లు రింకూ సింగ్ చెప్పుకొచ్చాడు. తాను ఫిట్‌నెస్‌పై చాలా శ్రద్ధ చూపుతానని తెలిపాడు. ఎందుకంటే ఐపీఎల్‌లో 14 మ్యాచ్ లు ఉన్నాయని.. ఈ క్రమంలోని శరీరాన్ని కాపాడుకోవడం, బాగా కోలుకోవడం తన బాధ్యత అని పేర్కొన్నాడు. మహీ భాయ్ తో తరచుగా మాట్లాడుతుంటానని.. ధోని ప్రశాంతంగా ఉండి మ్యాచ్ పరిస్థితికి అనుగుణంగా ఆడమని చెబుతాడన్నాడు. ఆండ్రీ రస్సెల్ వంటి సీనియర్ ఆటగాళ్ల నుంచి నేర్చుకోవడం ద్వారా బ్యాటర్ గా తాను ఎలా అభివృద్ధి చెందుతున్నానో కూడా రింకూ సింగ్ చెప్పుకొచ్చాడు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper



# అమ్మా,నాన్నల విడాకులు తీవ్రంగా కలచివేసింది

నటి శృతిహాసన్ మనోగతం

తల్లిదండ్రులు విడిపోతే పిల్లల జీవితాలు దుర్భరంగా మారుతాయి. ఒక్కోసారి తలకిందులవుతాయి. ముఖ్యంగా సినిమాపరిశ్రమలో విడాకుల వ్యవహారాలు చాలానే ఉన్నాయి. అందులో కమలహాసన్, సారికల ఎపిసోడ్ కూడా ఉంది. వారి కూతురే శృతిహాసన్. కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి



పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీకి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు. తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను‘ అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ , సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శ్రుతి ’కూలీ’ సినిమాలో నటిస్తున్నారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దీన్ని రూపొందిస్తున్నారు.

# ఆ ఇద్దరిపై రామ్ ఆశలు



వరుస పరాజయాలతో సతమతమౌతున్న రామ్ పోతినేని ప్రస్తుతం ‘మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి’ ఫేమ్ మహేశ్ బాబు దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. అలానే ‘క’ దర్శక ద్వయం చెప్పిన కథకూ రామ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట.

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని పరాజయాలు కంగారు పెడుతున్నాయి. ‘ఇస్మార్ట్ శంకర్’ తో బౌన్స్ బ్యాక్ అయ్యాడనుకుంటే... వరుసగా ఐదు ఫ్లాప్‌లతో మళ్లీ డౌన్ అయిపోయాడు. నిజానికి రామ్ టాలెంట్‌కి టాప్ లీగ్‌లో ఉండాల్సిన వాడు. కానీ వరుస ఫ్లాప్‌లతో ఆ ఛాన్స్ పోగొట్టు కుంటున్నాడు. ఇప్పుడు వరుసగా రెండు మూడు హిట్స్ కొడితేనే రామ్ జాతకం మారేట్టుంది. ఈ క్రమంలో ఎలాంటి స్టోరీతో రావాలో.. ఎవరితో సినిమా చేయాలో తెలియక ఇప్పటికే కొత్త సినిమా కోసం చాలా గ్యాప్ తీసుకున్నాడు.





# త్వరలోనే రాజాసాబ్ టీజర్ విడుదల సన్నాహాల్లో మూవీ బృందం

ప్రభాస్ నటిస్తున్న తాజా సినిమా రాజాసాబ్. షూటింగ్ స్టార్ట్ చేసి చాలాకాలం అవుతున్నా ఈ సినిమా ఇంకా అలానే సాగుతూ.. ఉంది. అదిరిపోయే పాటలు, ఫైట్స్, కామెడీ, డ్యాన్స్‌తో పాటు ముగ్గురు హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నాడు డార్లింగ్. పైగా ఫస్ట్ హార్రర్ రొమాంటిక్ కామెడీ మూవీ రాజాసాబ్. ఇన్ని విశేషాలు ఉన్న ఈ సినిమా ఎందుకనో స్టార్ట్ అయిన దగ్గరునుండి రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే రివీల్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికి ఈ సినిమా షూటింగ్ పెండింగ్ దశలోనే ఉంది. కానీ దర్శకుడు మారుతి మాత్రం సమ్మర్‌లో అదిరిపోయే ట్రీట్ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. రీసెంట్‌గా మే నెల మిడ్‌లో అప్డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు మారుతి. హై అలర్ట్ మే నెలలో హీట్ వేవ్స్ మరింత పెరగనున్నాయి అని ఒక టీ-÷-వట్ చేశారు. దీంతో ఎలాంటి అప్డేట్ ఇవ్వబోతున్నాడా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు రెబల్ ఫ్యాన్స్. అయితే రాజాసాబ్ టీ-జర్ రిలీజ్‌కు మారుతీ ఎ÷-లాన్ చేస్తున్నట్టు-గా సమాచారం. ప్రస్తుతం సాలిడ్ టీజర్ కట్ చేసే పనిలో ఉన్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాలలో ఉన్న ప్రభాస్ తిరిగి రాగానే తనతో డబ్బింగ్ పూర్తి చేసి టీజర్ విడుదల తేదీని రివీల్ చేస్తారని సమాచారం.

# బన్నీకి రౌడీబ్రాండ్ గిఫ్ట్‌లు

## థాంక్యూ మైడియర్ అంటూ అల్లు అర్జున్ రిప్లై




అల్లు అర్జున్, విజయ్ దేవరకొండల మధ్య మంచి బాండింగ్ ఉన్న సంగతి తెలిసిందే! ఫ్యాన్స్‌లో ఇద్దరికీ మంచి క్రేజ్ కూడా ఉంది. సమయం కుదిరిన ప్రతిసారీ ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. తాజాగా అల్లు అర్జున్‌కు విజయ్ దేవరకొండ ఓ గిఫ్ట్ అందించారు. జయ్ దేవరకొండ రౌడీ బ్రాండ్ స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా బన్నీకి రౌడీ బ్రాండ్ డ్రెస్‌లను, పిల్లల కోసం కొన్ని బర్గర్‌లను పంపారు. దీనికి సంబంధించిన ఫొటోను పంచుకున్న బన్నీ ‘మై స్వీట్ బ్రదర్.. ఎప్పుడూ నువ్వు సర్‌ప్రైజ్ చేస్తుంటావు. సో స్వీట్‘ అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేశారు. ఇంతకుముందు కూడా అల్ల్లు అర్జున్‌కు విజయ్ గిఫ్ట్‌లు పంపిన విషయం తెలిసిందే. ’పుష్ప 2’ రిలీజ్ సందర్భంగా ’పుష్ప’ పేరుతో ఉన్న టీ-షర్ట్‌లను పంపారు. వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. ’నా స్వీట్ బ్రదర్.. నీ ప్రేమకు కృతజ్ఞతలు‘ అని బన్నీ పేర్కొన్నారు. ‘లవ్ యూ అన్నా.. మన సంప్రదాయాలు కొనసాగుతాయని విజయ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీని తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా ఉంది. విజయ్ దేవరకొండ ’కింగ్‌డమ్’లో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు.

# అలా చీప్ కామెంట్స్ ఎలా చేస్తారు

## సోషల్ మీడియా తీరుపై శేఖర్ మాస్టర్ ఆగ్రహం



ఓ మహిళా డ్యాన్సర్ విషయంలో సోషల్‌మీడియాలో వచ్చే కామెంట్స్ తనని ఎంతో బాధించాయని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి కామెంట్స్ ఎలా చేస్తుంటారని ప్రశ్నించారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన పలు కాంట్రవర్సీల గురించి మాట్లాడారు. ఇలాంటివన్నీ చీప్‌గా అనిఎస్తున్నాయన్నారు. పలు టీవీ కార్యక్రమాలకు న్యాయని ర్ణేతగా వ్యవహరించడం సరదాగా అనిపిస్తుందని.. ఎలాంటి టెన్షన్స్ ఉండవని ఆయన వెల్లడించారు. కొరియోగ్రాఫర్‌గా వర్క్ విషయంలో కాస్త ఒత్తిడి ఉంటుంది. కానీ, టీవీ కార్యక్రమాలకు వచ్చేసరికి అలా ఏమీ ఉండదు. జడ్జ్‌గా వ్యవహరించడం రిలాక్స్‌గా అనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ డ్యాన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా డ్యాన్సర్ విషయంలో చాలా విమర్శలు ఎదురయ్యాయి. నిజం చెప్పాలంటే, ఆ సీజన్‌లో పాల్గొన్న మిగిలినవారితో పోలిస్తే ఆమె బాగా డ్యాన్స్ చేస్తుందనిపించింది. అందుకే ఆమెను మెచ్చుకున్నా. దానిని కొంత మంది తప్పుగా అర్థం చేసుకున్నారు. టాలెంట్ ఉన్న వాళ్లను ప్రోత్సహించకూడదా? నా వల్లే ఆమె విజేత అయిందన్నారు.

# శర్వానంద్‌తో మరోమారు అనుపమ జోడీ



సంపత్ నంది సినిమా కోసం కథ సిద్ధం

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభం కాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది.

# సంపాదకీయం

## కెసిఆర్‌కు ఆత్మవిమర్శ చేసుకునే ధైర్యం ఉందా ?

రాజకీయాల్లో విమర్శలే కాదు..ఆత్మవిమర్శలూ అవసరం. ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు సాగితేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుంది. ఎంతసేపు ఎదుటి పార్టీని తిడుతూ రాజకీయ పబ్బం గడపుకోవడం ద్వారా లక్ష్యం నెనరవేరదు. ముఖ్యంగా ఆదివారం రజతోత్సవ సభ జరుపుకోబోతున్న టిఆర్‌ఎస్ ఉరఫ్ బిఆర్‌ఎస్ వరంగల్ వేదిక నుంచి విమర్శలను పక్కన పెట్టి ఆత్మవిమర్శ చేసుకోవాలి. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేసిన పాపాలకు, వస్తున్న విమర్శలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటామని ప్రకటించాలి. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేకున్నా..బిఆర్‌ఎస్ చేసిన తప్పిదాల వల్ల అధికారం మారింది. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేశామని చెబుతున్న బిఆర్‌ఎస్ నేతలు ఈ డబ్బాకొట్టుకునే విధానాన్ని మానుకోవాలి. ప్రధానంగా కాళేశ్వరం వల్ల లక్షకోట్లు గంగపాలయ్యాయి. అందులో కెసిఆర్ కుటుంబానికి ఎంత ముట్టిందనేది వారికి తెలుసు. అలాగే ధరణితో రైతులను, ప్రజలను ఆగం చేశారు. వేలాది ఎకరాల ప్రభుత్వ, సామాన్యుల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వేలాది ఎకరాలు అప్పనగా ఎందరికో కట్టబెట్టారు. ఎన్నో భూములను తెగనమ్మారు. మియాపూర్ భూములపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నయీం డైరీని మల్లన్నసాగర్‌లో కలిపేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో పేదల భూములను, ఇళ్లను గుంజుకుని వారిని రోడ్డున పడేసి, కుక్కకు బొక్కేసినట్లు కొంత పడేశారు. వారు గౌరవంగా బతికేలా చేయలేదు. వారి ఉసురు తీసుకున్న తీరు ప్రజలందరికీ తెలుసు. లిక్కర్ బిజినెస్‌లో కవిత తలదూర్చి తెలంగాణ పరువు తీసారు. ఎదుటి పార్టీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా తమ దొడ్లో కలుపుకున్నారు. ఇకపోతే తాహతుకు మించి అప్పులు చేసి, అభివృద్ధి చేశాని నమ్మించి, బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణను చేశారు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్న పచ్చి నిజాలు. వీటికి సాక్ష్యాలు అక్కర్లేదు. ఫోన్ ట్యాపింగ్ లాంటి దగుల్బాజీ పనులు ఇంకా ఎన్నో ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం, మనుగడ సమీక్షించుకుని ముందుకు సాగాలి. ప్రజలు ఇచ్చిన అధికారన్ని ఎలా దుర్వినియోగం చేసారో గుర్తించాలి. ఇక అసెంబ్లీకి సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజుకే పరిమితం కావడం వెనకాల ఉన్న మతలబు ఏమిటో కూడా చెప్పాలి. అన్నింటి కంటే ముఖ్యంగా తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం ఎట్లా అప్పుల పాలైందో కూడా తెలియజేయాలి. కనీసం ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలోకి ఎట్లా తన నాయకత్వంలో తీసుకెళ్లారో వివరించాలి. అంతేకాదు తెలంగాణ కోసం తమ విలువైన ప్రాణాలను బలిదానమిచ్చిన 1300 మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలోని ముఖ్యమైన లక్ష్యాల్లో ఒకటి ఉద్యోగాల భర్తీ. యూనివర్సిటీల్లో కనీసం ఒక్క కొలువునైనా ఎందుకు భర్తీ చేయలేకపోయారో చెప్పాలి. తమ జేబులు నింపడానికి, తమ కుటుంబ నేతల కడుపు నింపడానికి జరిగిన ప్రాజెక్టుల అవినీతి మీద వివరణ ఇవ్వాలి. బిఆర్‌ఎస్ ఉత్థాన పతనాలు గుణపాఠ్ కావాలి. ఒక నిర్దిష్టమైన లక్ష్యం కోసం పుట్టిన ప్రాంతీయ పార్టీగా ప్రజల ఆదరణ పొందిన బిఆర్‌ఎస్ తన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. అనేక చీకటి కోణాలు. కుంభకోణాలకు కారణభూత మయ్యింది. నేలవిడిచి సాము చేసిందన్న చందంగా అసలు పాలన గాలికి వదిలి స్వార్థ రాజకీయాల కోసం చేయని తప్పు లేదు. ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, విద్యావంతులు అంతా కలసి నడిపిస్తేనే టిఆర్‌ఎస్ నడిచింది. కానీ ఇదంతా తన ఒంటిచేతి చలవని, తానే అసలుసిసలు పోరాటాన్ని చేసానని కెసిఆర్ చెప్పడం మానుకోవాలి. తెలంగాణ యావత్తూ వెంటన నడిస్తేనే కెసిఆర్ పని సులభం అయ్యింది. మలిదశ ఉద్యమానికి అనేకమంది పునాదులు వేశారు. తెలంగాణ జనసభ వంటి సంఘాలు, మారోజు వీరన్న, గాదె ఇన్నయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, కేశవరావు జాదవ్, పాశం యాదగిరి, కొల్లూరి చిరంజీవి, ప్రొ. జయశంకర్, ప్రొ. బియ్యాల జనార్ధన్, బెల్లి లలిత వంటి వ్యక్తులు తెలంగాణ ఆకాంక్షను కాపాడడానికి శక్తిమేరకు కృషి చేశారు. ఉద్యమానికి రాజకీయ ప్రతిపత్తి లభించడం అనేది రెండవసారి కేసీఆర్ రూపంలోనే లభించినా.... ప్రజల్లో రగులుకుంటున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష అన్న ఉద్యమ వేడిని కేసీఆర్ ఉపయోగించుకున్నారు. ఇవన్నీ కూడా కాదనలేని సత్యాలు. ఇవన్నీ విస్మరించి గత పదేళ్ల అధికారంలో ఉన్న కాలంలో కెసిఆర్, ఆయన చంచాలు వీరందరినీ విస్మరించి తామే వీరులం, శూరులం అని ఉద్యమకారులను చులకన చేశారు. 2001లో జలవిహార్ వేదికగా రాజకీయ పార్టీకి అంకురార్పణ చేశాక అది ముందుకు నడిచిందంటే...ప్రజల అండదదండలతోనే అన్నది విస్మరించరాదు. కెసిఆర్ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణను వాడుకున్నారు. కానీ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జయశంకర్ సార్ లాంటి వారు కెసిఆర్‌ను నమ్మి నడిపించారు. మలిదశ ఉద్యమం ఊరూరికి విస్తరించి తెలంగాణ ఆకాంక్ష మరింత పదునెక్కగలిగిందంటే అందుకు..ప్రజల్లో ఉన్న ప్రత్యేక ఆకాంక్ష మాత్రమే. ఆ సమయంలో కెసిఆర్ ఉన్నా మరొకరు ఉన్నా తెలంగాణ ఉద్యమం ముందుకు సాగేది. అయితే ఉద్యమ గమ్యాన్ని ముద్దాడేలా చేసిన ప్రజలను విస్మరించి, స్వార్థచింతనతో పాలన సాగించడం వల్లనే ప్రజలు బిఆర్‌ఎస్‌ను దూరం పెట్టారు. దీనిపై కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం గులాబీ జెండాను ప్రజలే నిలబెట్టారన్న విషయాన్ని విస్మరించి నేలవిడిచి సాము చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని, జీవితాలు బాగుపడతాయని సబ్బండవర్గాలు ఆశించి భంగపడ్డాయి. ప్రజలంతా ఇంతటి అంకితభావంతో అండగా నిలిస్తే... కేసీఆర్ మాత్రం పక్కా రాజకీయ నేతగా ఆలోచించారు. తను, తన కుటుంబమే తెలంగాణ అని భావించారు. తెలంగాణకు ఒక స్వీయ రాజకీయ శక్తి అవసరం అన్న ఆలోచన నుండి కేసీఆర్ యూటర్న్ తీసుకోవడం తెలంగాణ రాకముందే మొదలైంది.

# పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి

- తటస్థ విచారణకు తాము సహకరిస్తాం
- భారత్ నుంచి ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొంటాం
- సింధూజలాల నిలిపివేత ఏకపక్ష నిర్ణయం
- పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ప్రకటన



ఇస్లామాబాద్,ఏప్రిల్26): జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూదిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు.ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు– భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు– ప్రకటిం చింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే భారత పాలకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు.

# ఆత్మరక్షణలో పాక్ నేతలు

## సింధూజలాల ఒప్పందం రద్దుతో గిలగిల

## తట్టుకోలేక పలు రకాలుగ ప్రేలాపనలు




ఇస్లమాబాద్,ఏప్రిల్26 పహల్గాం దాడి వెనుకున్న కీలక సూత్రధాని పాక్‌కు ఝలకిచ్చేందుకు భారత్ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలుపుదల చేయడం ద్వారా దయాది దేశానికి భాతర్ గట్టి షాకే ఇచ్చింది. రాబోయే ముప్పును తలుచుకుని పాక్ రాజకీయ నేతలు మొదలు సామాన్యుల వరకూ ఇప్పుడు వణికి పోతున్నారు. అయినా మేకపోతు గాంభీర్యంతో బీరాలు పలుకుతున్నారు. చిక్కులు తప్పవని చింతిస్తున్నారు. ప్రధాని మోదీ బీహార్‌లో చేసిన ప్రసంగం తరువాత పాక్ నేతలు తమ నోటికి పనిచెప్పడం మొదలెట్టారు. ఉగ్రవాదులను ప్రపంచం అంచులవరకూ వెంటాడి అంతమొందిస్తామని ప్రధాని మోదీ బీహార్‌లో ప్రసంగించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదులను, వారికి మద్దతు ఇచ్చే వారిని వదిలిపెట్టేది లేదని గట్టి వార్నింగ్ ఇచ్చారు.భారత్ చర్యలు పాక్‌కు భారీ షాకిచ్చాయనేందుకు సూచనగా అక్కడి పీపీపీ పార్టీ నేత బిలావాట్ భుట్టో జర్దారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సింధూ నదీలో నీరు ప్రవహించకపోతే పాక్ ప్రత్యర్థుల రక్తం పారుతుందంటూ బిలావాల్ నోరు పారేసుకున్నారు. సింధూ నాగరికత పరిరక్షకులం తామే అంటూ భారత్‌కు హెచ్చరికలు జారీ చేశారు. సింధూ నది మాదే. ఎప్పటికీ మాదే. నదిలో నీరైనా పారుతుంది లేదా వారి రక్తమైనా పారుతుంది. పాకిస్థాన్ గానీ అంతర్జాతీయ సమాజం కానీ ఈ యుద్ధ కాంక్షను అస్సలు సహించదు. వేల ఏళ్ల నాటి సింధూ నాగరికతకు తాము వారసులమని మోదీ అంటుంటారు. కానీ ఈ సంస్కృతికి పరిరక్షకులము మేమే. ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుకుంటామని అంటూ ఓ ర్యాలీలో ప్రగల్భాలు పలికారు. భారత్‌తో ఉద్రిక్తతలు మరింత ముదిరేలా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారు.అంతకు మునుపు, పాక్ రక్షణ శాఖ మంత్రి కూడా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. భారత్, పాక్‌ల మధ్య సింధూ, దాని ఉపనదుల జలాల పంపిణీ కోసం 1960లో ఈ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం తూర్పున ఉన్న బియాస్, రావీ, సట్లజ్ నదుల్లోని నీళ్లపై హక్కులు భారత్‌కు, సింధూ నది, ఛెనాబ్, ఝెలమ్ నదుల నీళ్లు పాక్‌కు దక్కాయి. అయితే, పహల్గాం దాడి తరువాత పాక్ తగిన గుణపాఠం చెప్పాలన్న సంకల్పంతో ఉన్న భారత్ ఈ ఒప్పందం అమలును నిలుపుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ క్రమంలో సింధూ నది నీటిని భారత్ దిగువన ఉన్న పాక్‌కు విడుదల చేయకపోతే దాయాది దేశానికి షాక్ తప్పదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

ములుగు,ఏప్రిల్26 తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని ప్రచారం సాగుతోంది. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు. తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. అడవుల్లో వరుసగా ఐదో రోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. పక్కా సమాచారంతో మావోయిస్టుల కోసం భదత్రాబలగాలు విస్తృతంగా ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. గంజపర్తి, నంబి, పూజా కాంకేర్, భీమవరంపాడు, కస్తూరిపాడు ప్రాంతాల్లో వ్యాపించిన కర్రెగుట్ట అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. గల్గామ్ కొండపై జరిగిన ఐఈడీ పేలుడులో ఒక డీఆర్జీ జవాన్ గాయపడ్డాడు. నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లతోనూ భద్రతా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి.

# పహల్గాం దాడితో మాకు సంబంధం లేదు

శ్రీనగర్,ఏప్రిల్26 పహల్గాం దాడిపై కశ్మీర్‌లో నిరసనలు మిన్నంటాయి. టెర్రిస్టుల చర్యలపై ఇప్పుడు స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. తమ పొట్ట కొట్టారని, పచ్చిన కాశ్మీర్‌లో చిచ్చు పెట్టారని విమర్శలు చేస్తున్నారు. అమాయక టూరిస్టులను బలితీసుకోవడాన్ని కశ్మీర్ సమాజం ముక్త కంఠంతో ఖండించింది. ఈ నేపథ్యంలో లష్కరే తయ్యిబా అనుబంధంగా కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉగ్రవాద బృందం 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ఊహించని యూటర్న్ తీసుకుంది. పహల్గాం దాడి తామే చేశామని తొలుత ఘనంగా ప్రకటించిన టీఆర్‌ఎఫ్.. ఇప్పుడు తమకు ఆ దాడితో ఏమాత్రం సంబంధం లేదంటూ తాజాగా ప్లేటు ఫిరాయించింది. హ్యాకర్ల కారణంగా ఈ ప్రకటన విడుదలైందని, దీని వెనుక భారత సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఉండొచ్చని కూడా పేర్కొంది. పహల్గాం దాడిలో మా పాత్ర అసలేమీ లేదు. దీన్ని మాకు ఆపాదించడం తప్పే కాకుండా తొందర పాటు చర్య అవుతుంది. తొలి ప్రకటనపై మేము అంతర్గత ముదింపు నిర్వహించాము. మా డిజిటల్ వేదికలపై సైబర్ దాడితో ఈ ప్రకటన వెలువడిందని గుర్తించాము. మా అనుమతి లేకుండా విడుదలైన ప్రకటన ఇది. సైబర్ దాడి ఎలా జరిగిందో తెలుసుకునేందుకు పూర్తిస్థాయి విచారణ ప్రారంభించాము. అయితే, ప్రాథమిక ఆధారాలు మాత్రం భారతీయ సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలవైపు చూపిస్తున్నాయని అంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ వాదనను బలపరిచేందుకు ఓ ఆడియో క్లిప్‌ను కూడా రిలీజ్ చేసింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టుల హత్యకు తామే కారణంటూ టీఆర్‌ఎఫ్ తొలుత గర్వంగా ప్రకటించుకున్న విషయం తెలిసిందే. దీంతో, కశ్మీర్ ప్రజల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి. పాకిస్థాన్‌పై, పాక్ ప్రేరేపిత




ఉగ్రమూకలపై స్థానికుల్లో ఆగ్రహం పెల్లుబికింది. 2023లో భారత ప్రభుత్వం టీఆర్‌ఎఫ్‌ను ఉపా చట్టం కింద ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. చొరబాట్లను ప్రోత్సహించడం, మిలిటెంట్లను చేర్చుకోవడం, పాక్ నుంచి ఆయుధాలు, మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారంటూ టీఆర్‌ఎఫ్‌ను టెర్రరిస్టు సంస్థగా ప్రకటించింది. మరోవైపు, పహల్గాం దాడి తరువాత ప్రపంచదేశాలు భారత్‌కు మద్దతు ప్రకటించాయి.

# వైకాపా ప్రచార విభాగం..

## రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిసార్ బాషా

### - క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### - పలువురు అభినందనలు

వేంపల్లె: ఏప్రిల్ 26



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వేంపల్లెకు చెందిన నిసార్ బాషా నియమితులయ్యారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియామక ఉత్తర్వులను కేంద్ర కార్యాలయం శుక్రవారం అందజేసింది. ఈ మేరకు శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. దీంతో నిసార్ బాషా కు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అవకాశం కల్పించిన మాజీ సిఎం, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు కు కృతజ్ఞత తెలుపుతూ, ముఖ్యంగా తన రాజకీయ గురువు అయిన జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవి కుమార్ రెడ్డి కీ ప్రత్యేక కృతజ్ఞతలు వెల్లడించారు. పార్టీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

# ప్రిమాన్ డ్రై సోయింగ్ పద్ధతి రైతులకు ఎంతో ఉపయోగకరం...



ఏప్రిల్ 26 మైదుకూరు మైదుకూరు మండలం ఓబుళపురం గ్రామం లో ప్రిమాన్ డ్రై సోయింగ్ పద్ధతిలో వేసే 30 రకాల విత్తనాలు( పచ్చి రొట్టె, చిరుధాన్యాలు, సుగంధద్రవ్యాలు, ఆకుకూరలు) ల తో కూడిన 100 కిట్స్ తయారు చేయడం జరిగింది. ఈ విత్తనాలను ప్రధాన పొలంలో వెదజల్లడం వల్ల వేసవిలో భూమి వేడి తాపాన్ని తట్టుకొని ప్రధాన పంట కావాల్సిన పోషకాలని వీటి ద్వారా రావడంతో పాటు అధిక సాంద్రతతో ఉండడం వల్ల కలుపు నివారణ, భూమి గుల్లబారడం, అకాల వర్షాలకు నేల పైపొర కోల్పోకుండా ఉండడం నీటిని వడిసి పట్టడం జరుగుతుంది. 25 రోజుల నుండి ఆకుకూరలు మనకు లభ్యం అవుతాయి తర్వాత 45 రోజుల తర్వాత ప్రధాన పొలంలో కలియదున్నవచ్చు లేదా పశు వులకు మేతగా వాడుకోవచ్చు ఇలా చేయడం వల్ల సేంద్రియ ఎరువు అధిక మొత్తం లో అందడంతో పాటు భూమిలో కర్బనం శాతం కూడా పెరుగుతుంది ప్రతి రైతు ప్రధాన పంటకు ముందు ఈ పద్ధతిని పాటించడం వలన ప్రధాన పంటకు ఖర్చు తగ్గించుకోవచ్చు. ఈకార్యక్రమంలోపప్పనపల్లి సర్పంచ్ వెంకటలక్ష్మి,ఎంటీ కృష్ణారెడ్డి, యూనిట్ ఇన్చార్జి రామనందరెడ్డి, వెంకట రామయ్య , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు బద్రతా నియమాలు పాటించాలి

### - వాహన పత్రాలు తప్పనిసరి కలిగి ఉండాలి

### - వేంపల్లె సీఐ టి.నరసింహులు





వేంపల్లె: ఏప్రిల్ 26 తి ఒక్కరూ రోడ్డు బధ్రతా నియమాలు పాటించాలని వేంపల్లె సిఐ టి.నరసి ంహులు సూచించారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఓవర్ స్పీడ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ పార్కింగ్, సరైన పత్రాలు, రోడ్డు ప్రమాదాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రయాణాల్లో బధ్రతా నియమాలు పాటించడం సురక్షితం, మీపై ఆధార పడ్డ కుటుంబానికి ఎంతో క్షేమకరం అన్నారు. బాధ్యత రాహిత్యంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. అలాగే ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. అంతేకాకుండా వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు కలిగి ఉండాలని, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయవద్దని, నిభందనలు అతిక్రమిస్తే జరిమానాతో పాటు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తేదీ నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి తెపోత్సవాలు...

ఏప్రిల్ 26 కడప తిరుమల తొలి గడప దేవుని కడప అయినటువంటి లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి తెప్పోత్సవాలు ఆలయంలో మే 10 నుండి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. స్వామి, అమ్మవార్లు ఆలయ పుష్కరిణిలో ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఇందులో భాగంగా మే 10న శ్రీ కృష్ణ సమేత గోదాదేవి మూడు చుట్లు, మే 11న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారు ఐదు చుట్లు, మే 12న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఏడు చుట్లు తెప్పలపై తిరిగి కనువిందు చేయనున్నారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# పేహల్గం ఉగ్రదాడిని ఖండించిన ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా



వేంపల్లె: ఏప్రిల్ 26

జమ్మూకాశ్మీర్ ఘటన పైన ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా జిల్లా కొ కన్వీనర్ దాదా పీర్ తమ ఆప్ సభ్యులతో కలిసి మృతి చందిన వారికీ మన %ఋా% కి రాష్టానికి చందిన చంద్ర మౌళి. మధుసూదన్ లకు. నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రఘుడ సానుభూతిని తెలియచేశారు ఈ సందర్భంగా రహమతుల్లా మాట్లాడుతూ ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పెహేల్గంలో భారత దేశంలోని నాలు మూలల నుంచి పర్యటన కోసం వెళ్లిన అమయ్యాక ప్రజలపైన ఉగ్రవాదులు దాడి చేయడం దుర్మార్గం ఇది మానవ జాతిపైన దాడి చేయడంతో సమానం అన్నారు అటువంటి మతొన్మాదులను వెతికి మరి కఠినమైన సమాధానం ఇవ్వాలి అన్నారు మరియు రెండు 2000ల మంది ప్రజలు ఉన్న ప్రాంతంలో కనీసము 50మంది రక్షణ బలగలులేకపోవడం దేశ భద్రత కేంద్రహెూం శాఖ రక్షణశాఖ నిర్లక్ష్యం కాద ఇందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలి? ఇది ఒక పార్టీ తరుపున చేసే విమర్శ కాదు కుటుంబ సభ్యులను పోకోటుకున్న బాధితులు కేంద్ర ప్రభుత్వని ప్రశనిస్తున్న ప్రశనే అన్నారు దేశ భద్ర బాధ్యత ఎవరిది అంటూ రహమతుల్లా కేంద్ర ప్రభుత్వని సూటిగా ప్రశనిస్తున్నాము కోవిడ్ నుండి ఈ రోజు వరకు ఒక 1లక్ష 80వేలమంది సైనికుల కొరత ఉంటే ఎందుకు భర్తీ చేయలేదు అంటూ రహమతుల్లా విమర్శించారు ప్రస్తుతం దేశంలో జరుతున్న చిల్లర ముక్కల దాడులు పైన ఎందుకు నోరుమూసుకుని ఉన్నారు ఎందుకు నోరు విపడం లేదో దేశ పట్ల దేశ ప్రజల పట్ల బాధ్యత మీకు లేదు అనుకుంటే మీ పదువు లకు రాజీనామా చేయాలనీ లేదు ఉంది అనుకుంటే కేంద్ర హెూం శాఖమంత్రి రక్షణ శాఖమంత్రి ప్రధాన మంత్రి దేశ ప్రజలకు సమాధానం ఇవ్వాలని దేశ ప్రజల తరుపున మృతి చందిన కుటుంబల తరుపున ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నా మన్నారు...ఈ కార్యక్రమంలో మండల ఆప్ సభ్యులు పీరు బాషా. %బావీణ% గౌస్. బాబ్జి. తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మ సాగర్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి




బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 26:
బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని బ్రహ్మ సాగర్ డ్యామ్ నందు గుర్తుతెలియని ఒక మగ వ్యక్తి నీటిలో పడి చనిపోవడం జరిగినది. ఇతనికి వయసు సుమారు 40నుండి 45 సంవత్సరాలు కలిగి ఉండి లైట్ గ్రీన్ లైన్స్ చొక్కా ధరించి ఉన్నాడు. ఒంటి మీద జంజం ధరించి వుంది. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే బ్రహ్మంగారిమఠం ఎస్సై - 9121100624
మైదుకూరు సీఐ - 9121100621 పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సమాచారం తెలపగలరు.

# హనుమ జయంతి ఉత్సవాల కరపత్రాలు విడుదల



వేంపల్లె: ఏప్రిల్ 2
వేంపల్లె పట్టణంలో హనుమ జయంతి ఉత్సవాల కరపత్రల ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. పట్టణంలోని స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం లొ హనుమ జయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను వేంపల్లి సిఐ నరసింహులు విడుదల చేశారు. మే 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మూడు రోజులపాటు ఈ ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ బంధువులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు హిందూ బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఈచర్ డి 20 మంది గాయాలు ఇద్దరు పరిస్థితి...



ఏప్రిల్ 26 అన్నమయ్యరామాపురం మండలం బండపల్లి దగ్గర ఆర్టీసీ బస్సు ఈచర్ డి 20 మంది గాయాలు ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది వీరిని మెరుగైన వైద్యం కోసం కడప కు తరలించారు.
ఆర్టీసీ బస్సు వంగిమల నుంచి రాయచోటికి వస్తుండగా బండపల్లి టోల్గేట్ దగ్గర ఈ ప్రమాదం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి

### బిడాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె: ఏప్రిల్ 26



ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి డిమాండ్ చేశారు.విద్యా, ఉద్యోగాలలో స్థానిక, స్థానికేతర కు సంబంధించి రాష్ట్రాన్ని నాల్గు జోన్లుగా విభజించారు.పాత జిల్లాల వారీగా శ్రీకాకుళం, విజయనగరం,విశాఖ పట్నం 1 వ జోన్ లో,తూర్పు గోద వరి, పశ్చిమ గోదావరి,కృష్ణా జిల్లాలు 2 వ జోన్ లో, గుంటూర్,ప్రకాశం, నెల్లూరు జిల్లాలు 3వ జోన్ లో,కడప, కర్నూల్,చిత్తూర్,అనంతపురం జిల్లాలు 4 వ జోన్ పరిధిలోకి వస్తాయి. రాజధాని అమరావతి 3వ జోన్ పరిధిలోకి వస్తుంది.రాజధాని ప్రాంతం లో విద్యా, ఉద్యోగ అవకాశాలు మిగతా ప్రాంతాల కంటే ఎక్కువగా ఉంటాయి.రాజధాని అన్ని ప్రాంతాలకు సంబంధించినది.అక్కడ అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు లభించాలంటే రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి. గతం లో ఉమ్మడి రాష్ట్రం లో 1975 నాటి ప్రెసిడెన్సియల్ ఆర్డర్ ద్వారా రాజధాని హైదరాబాద్ లో సచివాలయం,హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్లు, రాష్ట్ర స్థాయి కార్యాలయాలన్నిటిని ఫ్రీ జోన్ గా ప్రకటించడం జరిగింది.అదేవిధంగా నవ్యాంధ్ర ప్రదేశ్ లో రాజధాని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించాలి అని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి గారూ! శంఖు స్థాపనతో పాటు నిధులు కూడా ఇవ్వండి.పధాని మోడీ గారు 2015 అక్టోబర్ 22 న ,విజయదశమి నాడుపార్లమెంటు మట్టి, యమునా నది నీటిని తెచ్చి ప్రజా సమక్షం లో ఉద్దండ రాయుని పాలెం వద్ద అమరావతి రాజధానికి శంఖు స్థాపన చేసారు.నిధులు లేని కారణంగా,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగ లేదు.మళ్ళీ 2025 మే 2 న రాజధాని అమరావతి కి శంఖు స్థాపన చేయబోతున్నారు.ఈ సారైనా రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేయాలి.శంఖు స్థాపన సందర్భంగా రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రాయలసీమ,ఉత్తరాంధ్రకు బుందేల్ ఖంద్ తరహా ప్రత్యేక ప్యాకేజీ,కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం, దుగరాజపట్నం ఓడ రేవు తదితర అంశాలపై సానుకూల ప్రకటన చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# ట్రేడింగ్ పేరుతో యువతకు కుచ్చుటోపీ...



ఏప్రిల్ 26 కడప..కడపకు చెందిన పాపిరెడ్డి సోమశే ఖర్ రెడ్డి చేతిలో మోసపో యిన 35 కుటుంబాలు. అధిక లాభాల పేరుతో 12 కోట్ల రూపాయలు దండు కున్న సోమ శేఖర్ రెడ్డి,క ుటుంబ సభ్యులు. ఇచిన డబ్బును తిరిగి అడిగితే బెదిరిస్తున్న వైనం.లబోదిబో అంటున్న బాధితులు మంత్రి నారా లోకేష్, హెూం మంత్రి అనిత తమకు న్యాయం చేయాలని కోరుతున్న బాధితులు.పెట్టుబడి పెట్టిన వారిలో ఒకరు ఆత్మహత్య చేసుకొగా మరొకరి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు.తమకు న్యాయం జరగకపోతే ఆత్మహ్యతే గతి అంటూ ఆవేదన చేస్తున్న మోసపోయిన కుటుంబాలు.